బాధితులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అప్పుల బాధ తాళలేక మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని తూర్పుపల్లి, కొండేపల్లి గ్రామాలకు చెందిన గోలమారి కోటిరెడ్డి, మూల ఆదినారాయణ మ్మలు 8నెలల క్రితం వ్యవసాయం చేసి నష్టాలు రావడంతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి కుటుంబ సభ్యులకు 7 లక్షల చొప్పున మంజూరైన చెక్కు నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, జెడ్.పీ.టీ.సి నారు బాపనరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, తూర్పుపల్లి యం.పీ.టీ.సి మాలపాటి శ్రీనివాసరెడ్డి, గజ్జలకొండ ఆర్‌బీకె సిబ్బంది వెంకటేష్, నవీన్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు విజయకుమార్ మృతదేహానికి నివాళులు : మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సన్నెపోగు విజయ్ కుమార్ భౌతికదేహానికి రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళు లర్పించారు. ప్రకాశం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, జెడ్పి కోఆప్షన్ సయ్యద్ సాబీర్ బాషా, సర్పంచ్ రామవత్ అరుణా బాయి, మండల కన్వీనర్ కోప్పర్తి ఓబుల్ రెడ్డి, త్రిపురాంతకం మండల వైసీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, పుల్లలచేరువు మండలం వైసీపీ కన్వీనర్ బోగోలు సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల హర్షణీయం

కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ప్రభుత్వం 897 గ్రూప్- 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయటంపై కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీకి ఎదురుచూస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల చేయటం సంతోషించే విషయం అన్నారు. గ్రూప్ 2 నోటిఫికేషన్ లో 114 డిప్యూటీ తాసిల్దార్ 150 మున్సిపల్ కమిషనర్ల పోస్టులు నాలుగు సబ్ రిజిస్టర్ 16 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ 28 పోస్టులతో పాటు 59 శాఖల్లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టు ఉన్నాయన్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టు 566 వైసీపీ ప్రభుత్వం భర్తీ చేయనున్నదని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగాలను సాధించాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-సింగరాయకొండ : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని సింగరాయకొండ లోని గీతం హైస్కూల్ నందు ఆదివారంఏర్పాటు చేసిన సమావేశంలో కందుకూరు కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమదేవి పాల్గొని మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులతో పాటుగా చిన్నారులు కొరకు రాజ్యాంగం నందు పొందుపరిచిన బాలల హక్కులలో అభివృద్ధి హక్కు జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు మరియు భావ ప్రకటన హక్కు ద్వారానే నేడు దేశవ్యాప్తంగా ఉచిత నిర్బంధ విద్యావిధానం అమలవుతుం దన్నారు. బాల్యంలోనే ఉన్నత ఆశయాలతో చదువుకోవా లని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సహా న్యాయవాది హరి కోటేశ్వరరావు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా చైర్మన్ సయ్యద్ జిలాని భాష, గీతం హై స్కూల్ తాజుద్దీన్, కోర్టు సిబ్బంది శివన్నారాయణ, రవి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవడం నాకిష్టం



విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయం గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధన రాజు ఆధ్వర్యములో చదవటం నాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లలందరూ చక్కగా పాల్గొని చదువుతూ పూర్తి సమయాన్ని గ్రంథాలయంలోనే డిపారని, గ్రామం లోని పిల్లలందరిని తల్లితండ్రులు తమ పిల్లలని ప్రతి ఆది వారం చదవటం నాకిష్టం గ్రంథాలయానికి పంపాలని గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు కోరారు.

షిరిడిలో దేవకి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు జన్మ దిన వేడుకలు ఆదివారం మహారాష్ట్రలోని షిరిడి సాయిబాబా దేవస్థానం ప్రాంగణ ంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయాన్నే దేవకి వెంకటేశ్వర్లు శ్రీ సాయిబాబా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటే శ్వర్లుకు శిరిడి దేవస్థాన కమిటీ కమిటీ సభ్యులు కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని దీవించారు. దేవకి వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే బుర్ర మధు సూదన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, శిరీప వెంకట గోవర్ధన్ రెడ్డి, పెరుగు మురళీకృష్ణ, కౌన్సిలర్ దేవకి రాజీవ్, తడికమల్ల వెంకటేశ్వరరావు పలువురు రాజకీయ నాయ కులు వ్యాపారవేత్తలు అభిమానులు ఫోన్లు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుబ్బ చంద్రశేఖర్ విలాస్, ఇల్లూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనానికి హెల్తీ డైట్

- ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగాన్ని నాశనం చేసుకుంటున్న వైనం
- శీతల పానీయాలు పిజ్జా బర్గర్లకు దూరం
- పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవటం మంచిదంటున్న వైద్యులు

విశాలాంధ్ర-పీసీపల్లి : కాలం పరిగెడుతుంది కాలంతో పాటు మనుషులు పరిగెడుతున్నారు మారుతున్న కాలంతో పాటు మనం అభివృద్ధి చెందాలంటే ఈ పరుగులు తప్పనిసరి ఈ పరుగులు పోటీలలో పడి చాలామంది ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారు సమయానికి ఏది దొరికితే అది తినేస్తున్నారు ఎంత తింటున్నాం ఏం తింటున్నాం ఎలా తింటున్నామన్న విషయాన్ని పట్టించు కోవడం లేదు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. పెద్దలు ఇది అక్షరాల నిజం ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలంటే హెల్తీ డైట్ చాలా కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. అనారోగ్యం బారిన పడిన తర్వాత బాధపడటం కంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు అలవాట్లు ఏ ఆహార పదార్థాలలో ఉన్నాయో తెలుసుకునేందుకు విశాలాంధ్ర ఇస్తున్న ప్రత్యేక కథనం.

ప్రోటీన్స్ :- అమైనో ఆమ్లాలను మన శరీరం ఉత్పత్తి చేయలేదు ఆహారం ద్వారా మాత్రమే వీటిని భర్తీ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది పాలు, మాంసం, జున్ను, చేపలు, కోడిగుడ్లలో ఈ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి పాలు ఆకుపచ్చని కూరగాయలు మొలకెత్తిన గింజలు శనగలు పెసలు బొబ్బర్లు వంటివి భోజనం కింద ఒక కప్పు రైసు రెండు చపాతీలు మొదలైనవి తీసుకోవటం శరీరానికి కావలసిన ప్రోటీన్లు లభిస్తాయి.

గర్భిణీలకు :- సాధారణ మహిళల కంటే గర్భిణీ స్త్రీలు అధికంగా ఆహారం తీసుకోవాలి ఎందుకంటే గర్భంలో శిశువు కూడా శక్తిని అందించాలి కాబట్టి రోజులు 350 కేలరీలు అదనంగా తీసుకోవాలి 0.5 గ్రాముల ప్రోటీన్ మొదటి త్రైమాసకంలో 6.9 గ్రాముల ప్రోటీన్ రెండవ త్రైమాసకంలో 22.7 గ్రాముల ప్రోటీన్ మూడవ విడతలో తీసుకోవడం మంచిది. అలాగే గర్భవతిగా ఉన్నంతకాలం పోలిక్ యాసిడ్‌ను మాత్రల రూపంలో తీసుకోవడం తప్పనిసరి ఆకు కూరలలో ఇది చెప్పుకోదగ్గ స్థాయిలో లభిస్తోంది ఐరన్ సమృద్ధిగా తీసుకుని ముడి ధాన్యాలు పప్పులు కూరగాయలు తాజా పండ్లను మొలకెత్తిన విత్తనాలను ఎక్కువగా తీసుకోవాలి రోజుకు ఒకటి లేదా రెండు కోడి గుడ్లను ఆహార శైలిలో భాగంగా తీసుకుంటే ఆరో గ్యానికి మంచిది అని వైద్యులు సూచిస్తున్నారు వైద్యులు సూచన మేరకు కొంత సేపు నడవడం వల్ల గర్భిణీ స్త్రీలకు మంచి ఫలితాలు లభిస్తాయి.

శిశువులకు చిన్నారులకు :-

చిన్నారులకు మొదటి రెండేళ్లు ఆరోగ్యం విషయంలో చాలా కీలక సమయం ఈ సమయంలో వారికి సరైన పోషకా హారం అందిస్తే వారిలో ఆరోగ్యకరమైన ఎదుగుదల పుష్కలంగా ఉంటుంది దీని వలన జీవితంలో తదనంతర కాలంలో అధిక బరువు కాయం ఎసిడిటీ అనేక రకాల సమస్యలైన వ్యాధులు క్యాన్సర్ వ్యాధులు రాకుండా రక్షణ లభిస్తుంది చిన్నారులకు రెండు సంవత్సరాల దాకా తల్లిపాలు పట్టించాలి. వీలైతే మరి కొంతకాలం పట్టించడం మంచిది. ఆరు నెలల వచ్చిన తర్వాత తల్లిపాలతో పాటు వైద్యులు సూచించిన ఇతర ఆహారాన్ని కూడా శిశువుకు అందించాలి. తీపి ఇప్పు పదార్థాలు వారికి పెట్టకుండా ఆరు నెలలు ఏడాదికాలం ఏది ఉన్న పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో వైద్యులను నేరుగా సంప్రదించి తెలుసుకోవడం మంచిది. ఏడాది దాటిన తర్వాత కుటుంబంలో మిగిలిన వారు తీసుకున్న ఆహారాన్ని పిల్లలకు పెట్టొచ్చు.

పెద్దలకు వృద్ధులకు :-

పండ్లు కూరగాయలు చిక్కుళ్ళు గోరుచిక్కుళ్ళు వరి రాగి ఓట్స్ గోధుమ బ్రౌన్ రైస్ తప్పనిసరిగా ఆహారంలో ఒక భాగం కావాలి. రోజుకు 400 గ్రాముల వరకు పండ్లు కూరగాయలు తీసుకోవాలి వీటిని రోజుకు ఐదు భాగాలుగా ఐదు సమయాలలో తీసుకోవడం మంచిది దీని వలన శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది పైగా పలు రకాల వ్యాధులనుండి రక్షణ కల్పిస్తుంది ప్రతి సీజన్లో కొన్ని రకాల పండ్లు లభిస్తుంటాయి కాబట్టి ఆ పండ్లను తప్పనిసరిగా తింటూ ఉండటం మంచిది.

ఊబకాయులకు :- ఉబకాయల సమస్యలకు ఆహారం లేదా జీన్స్ కూడా కారణం కావచ్చు హార్మోన్ల అసమతుల్యత వలన కూడా ఈ సమస్య ఎదురవుతుంది. అందుకని ఊబకాయంతో బాధపడుతున్న వారు ఫ్యాటీ ఫుడ్స్‌ను చాలా తక్కువగా తీసుకుంటూ తేలికగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలి ఆహారంలో అన్నం పరిమాణం కంటే ఆకుపచ్చ కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి ఆహారంలో పండ్లను ఒక భాగంగా చేసుకోవాలి రోజు స్వల్ప పరిణామం చొప్పున ఆహారాన్ని తీసుకొని శారీరక వ్యాయామం చేస్తూ ఉండటం వలన మార్పులు వస్తుంటాయి.

వీటికి దూరంగా ఉండాలి :-

ఫాస్ట్ ఫుడ్స్ స్నాక్స్ ఫ్రై ఫుడ్ పిజ్జా కూల్ డ్రింక్స్ బర్గర్ వంటి వాటిలో కొవ్వు పదార్థాలు అధికంగా ఉంటాయి వీటిని ఎక్కువగా తినడం వలన తొందరగా లావైపో తాము వీటి స్థానంలో మొలకెత్తిన గింజలు డ్రై ఫ్రూట్స్ వంటివి తీసుకొనటం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

కనిగిరి అభివృద్ధి జరగాలంటే టీడీపీని గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే ఉగ్ర విన్నపం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే తెదేపాకు ఓటేసి తనను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సైకో జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకా రంలో నెట్టిందని, రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి లేదని.. రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే కనిగిరి ప్రజల భవిష్యత్తుకు తనది గ్యారెంటీ అని అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలో బోయపాలెం, ముగ్గుబాయి వీధి, బాధులవారి వీధిలో మన ఊరు.. మన ఉగ్ర, బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం జరిగింది. తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో తనను ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ కుళాయి, సిమెంట్ రోడ్లు, మెరుగైన వైద్య సౌకర్యాలు, ట్రిబుల్ ఐటీ, నిమ్జ్, టీట్కో గృహాల పంపిణీ, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పారదర్శకంగా అమలు చేస్తాన న్నారు. కార్యక్రమంలో తమ్మినేని శ్రీనివాస రెడ్డి, అచ్చాల రవి, బుల్లా బాలబాబు, సుజల వాటర్ ప్లాంట్ నిర్వాహకులు షేక్ రెహమాన్, షేక్ అఖిల్, షేక్ మస్తాన్ బాబు, గుడిపాటి ఖాదర్,కోట సురేష్ బాబు, మాజీ కౌన్సిలర్ షేక్ జిలాని, షేక్ ఫిరోజ్, బుల్లబాల బాబు,వివి మనోహర్‌రావు, షేక్ జిలాని (పులి), అహ్మద్, షేక్ రిజ్వాన్,షేక్ భారా మామ్, కరీమున్నీసా, వాజీదా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూపర్ డ్రై లాండ్రి వాష్ ప్రారంభం

సూపర్ డ్రై లాండ్రీ వాష్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, శాసనసభ్యులు

డ్రై లాండ్రీ వాష్ యంత్రం ప్రారంభిస్తున్న ఎంపీ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎంపీపీ తాటకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏర్పాటుచేసిన సూపర్ డ్రై లాండ్రీ వాష్ విభాగాన్ని ఆదివారం మాజీ మంత్రి వర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీని వాస్‌రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య, వైసీపీ రాష్ట్ర నాయకులు వైవి భద్రారెడ్డి, మద్దిపాడు మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి,తాళ్లూరు మండల వైసీపీ ఇన్‌చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సూపర్ డ్రై లాండ్రీ సిస్టం ఒంగోలులో ప్రారంభించడం సంతోషదాయకమని ఇలాంటి నూతన విధానాన్ని తీసుకువచ్చిన ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. తాళ్లూరు జెడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డి, తాళ్లూరు మండల వైసీపీ అధ్య క్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, మండల ఉపా ధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, దర్శి కౌన్సిలర్ విసి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి ,సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, తాళ్లూరు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

13వ మహాసభలను విజయవంతం చేయండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతు సంఘం జిల్లా 13వ మహాసభలు త్రిపురాంతకం లోని ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో డిసెంబర్ 28,29 తేదీలలో జరుగుతాయి. ఈ మహా సభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికీ తిండి గింజలు పండించే రైతులు వాతావరణ అనుకూల పరిస్థితులు ఒకవైపు వెన్నంటుతుంటే, మరోవైపు కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు, కల్తీ ఎరువులతోపాటు గిట్టుబాటు ధరలు లేక నష్టాలపాలై లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతే దేశానికి వెన్నెముకని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అనేక హామీలు ఇచ్చి అనంతరం హామీల అమలుపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిస్తామంటూ మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చారన్నారు. విద్యుత్తు బిల్లు తెచ్చేందుకు పూనుకున్నారన్నారు. 13 నెలలు ఢిల్లీ సరిహద్దులలో రోడ్లమీద గుడారాలు వేసుకొని వంటావార్పుతో లక్షలాదిమంది రైతులు చారిత్రాత్మక ఉద్యమం నిర్వహించారన్నారు. సుమారు 700 మంది రైతులు చనిపోయారన్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మూడు చట్టాలను రద్దు చేయించుకోగలిగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రైతాంగ ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం రైతు సంఘం, సీపీఐ ఆందోళన చేసిన ఫలితంగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ 1996 మార్చి 6న శంకుస్థాపన చేసినా, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నేటికీ పూర్తి కాలేదు అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు, సంగమేశ్వర ప్రాజెక్టు, చిన్న పోలి రెడ్డి ఎత్తిపోతల పథకం, కోటగట్ల రిజర్వాయర్, తీగలేరు-5 ఛానల్ తదితర ప్రాజెక్టు పనులు ముందుకు సాగటం లేదన్నారు. ఈ మహాసభలలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సభలలో రాష్ట్ర, జిల్లా స్థాయి రైతు సంఘాల ప్రముఖులు హాజరవుతారన్నారు. రెండు రోజులపాటు జరిగే మహాసభల జయప్రధానికి రైతులు, రైతు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం సీనియర్ నాయకులు టిసిఎచ్ చెన్నయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్య దర్శి బాణాల రామయ్య, రైతులు పాల్గొన్నారు.

మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

306 మందికి కంటి వైద్య పరీక్షలు
185 మంది ఆపరేషన్‌కు ఎంపిక

విశాలాంధ్ర-కనిగిరి : నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజల నేత్రదాతగా నిలిచినటువంటి నాయకుడు మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి గ్రౌండ్లో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో వైద్య శిబిరంలో మొత్తం 306 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో ఉన్నవారికి శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రుతూజ పాటిల్, సోనాలి బెహ్రా కంటి పరీక్షలు చేసి అవసరం అయిన వారికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిలో మొదటి విడతగా ఆదివారమే 50 మందిని పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. మిగిలిన వారు ఈనెల 12న 60 మంది, 13వ తేదీ 65 మంది ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్తారు. క్యాంపు వచ్చిన వృద్ధులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు.

రోడ్డు రోలర్ కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లల చెరువు రోడ్ నందు బలపాల ఫ్యాక్టరీ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి రోడ్డు రోలర్ కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తి తిరుమలగిరి కాలనీకి చెందిన బద్రిగా గుర్తించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. ప్రైవేటు అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలిస్తున్నట్లు సమా చారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'ఆడుదాం ఆంధ్ర' కు యువత ముందుకు రావాలి

విశాలాంధ్ర-కనిగిరి : ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొని రావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహిం చడం అభినందించే విషయమని కనిగిరి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్ ఆదివారం వారం అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఆడుదాం ఆంధ్ర వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదని 15 ఏళ్ల వయసు పైబడిన అందరూ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం వైసీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామ, వార్డు, సచివాలయ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి యువతకు మంచి అవకాశం కల్పించడం అభినందించే విషయం అన్నారు. యువత క్రీడల్లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొద్దికూర పాడు గ్రామంలో గల శ్రీ గంగా పర్వత వర్ధిని సోమే శ్వర స్వామి దేవాలయంలో ఆదివారం గ్రామ మహిళా భక్తుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళ లంతా కలిసి సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని ఉసిరి వనంలో కార్తీక వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ పూజారులు నుదురుపాటి రమణయ్య పంతులు, ఉద్దండం రమణయ్య పంతులు పూజా కార్యక్ర మాలు నిర్వహించి వనభోజన కార్యక్రమాలను ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలోని సర్వ మాలాధార స్వాములు, కుల,మత, జాతులకు తావు లేకుండా గ్రామం లోని అందరూ ప్రజలు వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని మీ సేవ కేంద్రం సమీపమున గల యస్.సి.కాలేజ్ గర్ల్స్ హాస్టల్ నందు మండల న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానల్ న్యాయవాదులు కె.రవిప్రకాష్ బాబు, యస్.కె.ఫాజిల్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు మాట్లాడుతూ భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించే హక్కులు ఉన్నాయని, కాని ఆ హక్కులను ఎవరు గౌరవించడం లేదని,సాటి మనిషిని మనిషిగా చూడటం లేదని, కుల, మతాల జాడ్యం వీడలేదని,ప్రతి ఒక్కరు ప్రాథమిక హక్కులకు లోబడి జీవించా లని, మనుషుల జీవితాలకు భద్రత కల్పించేందుకు 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన చేసిందని తెలిపారు.హాస్టల్ బాలికలకు ఎటువంటి సహాయం అవసరం ఐనచో మా మండల న్యాయ సేవాధికార సంస్థకు తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బి.జయమ్మ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధ నరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నీటి విద్యుత్ మోటర్‌ను మరమ్మతులు చేసిన పాలకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం పాత యేరువారి పల్లిలో వాగు మోటార్ సర్వీస్ వైరు తెగిపోవడంతో ఆదివారం నీటి సరఫరా గ్రామ ప్రజలు వాడుకొన్నిటికీ ఇబ్బంది పడతారని తెలిసి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ఎం రమణారెడ్డి కొత్త వైర్ తీసుకొని వచ్చి మరమ్మతులు చేశారు. విద్యుత్ మోటారు పనిచేయటం ప్రారంభించడంతో గ్రామ ప్రజలకు నీటి ఇక్కడ తీరాయి. దీంతో గ్రామ ప్రజలు పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ మోటారు రిపేర్ చేయడానికి సహకరించిన గ్రామస్తులు రొండా ఆదినారాయణ, మారం జగన్ రెడ్డి అభినందించారు.

పొగాకు తోటలను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

విశాలాంధ్ర-టంగుటూరు : ఆదివారం నాడు టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రానికి మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు విచ్చేసి రైతులతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే దెబ్బతిన్న పొగ తోటలకు బోర్డు నుంచి సహాయక సహకారాలు తప్పనిసరిగా అందజేస్తారని తెలిపారు. పొగ తోటలును పరిశీలించిన గ్రామాలైన జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, పాలేటి పాడు, తూమాడు కే.ఉప్పల పాడు గ్రామాలను పరిశీలించారు. బోర్డు మెంబర్ బొడ్డుపాటి బ్రహ్మయ్య, ప్రాంతీయ అధికారి లక్ష్మణ్‌రావు, రామాంజనేయులు, వేలం నిర్వహణ అధికారి, టంగుటూరి వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసరావు, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ జి. సిద్ధరాజు, టంగుటూరు పొగాకు బోర్డు రైతు నాయకులు పోతుల నరసింహారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు పొగాకు బోర్డు క్షేత్ర అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుపాన్‌కు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ మధ్య కురిసిన మిచాంగు తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మారళ్ళ గ్రామంలో గల కామ్రేడ్ మట్టా శరభారెడ్డి భవనంలో ఆదివారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు చేతికి వచ్చే సమయంలో మిచౌంగ్ తుపాన్ వలన పంటలన్నీ నేలపాలై నష్టం వాటిల్లిందని అన్నారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంట ఇంటికి వచ్చే సమయంలో ఊహించని దశలో తుపాను వలన పాటలన్నీ నీళ్ల పాలయ్యాయని కన్నీరు మున్నీరు అయ్యారు. ప్రభుత్వం ఎటువంటి కోతలువిధించకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎర్రి బోయిన కోటయ్య, బత్తుల కళ్యాణ్, చిరుమామిళ్ల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు భోజన వితరణ అభినందనీయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్ప, శివ, భవాని, ఆంజనేయస్వామి మాలధారులకు మండల కేంద్రమైన సీఎస్‌పురంకు చెందిన ప్రముఖులు జిలకర నారాయణమూర్తి అంజనీదేవి దంపతులు ఆదివారం స్థానిక శివాలయంలో ఉచిత భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ కామాక్షి చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు గురుస్వామి ఇండ్లా వెంకటసత్యం ఆధ్వర్యంలో భోజనవసతి కల్పించిన జిలకర నారాయహూర్తి దంపతులను స్వామివారి పట్టు వస్త్రాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఒకరోజు జిలకర నారాయణమూర్తి దంపతులు స్వాములకు అన్నదానం చేస్తుంటారని ఈ విధంగా చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

గజ ఈతగాళ్లకు టీషర్ట్స్ పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కన్నా మామి దయ్య ఆధ్వర్యంలో సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్లకు టీ షర్ట్స్ ఇన్చార్జి ఎంపీడీవో శరత్ బాబుతో కలిసి టీ షర్టు పంపిణీ చేశారు. కన్నా మామిడియ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో నాలుగవ ఆదివారం కావడంతో సముద్ర తీరానికి వచ్చేటువంటి భక్తులు సంఖ్య అధికంగా ఉండడంతో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్న గజ ఈతగాళ్లు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయకులు మరియదాసు తదితరుల పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

- ప్రమాదకరంగా మారనున్న విద్యుత్ స్తంభాలు
- మా అనుమతి లేదంటున్న ఆర్&బి శాఖ అధికారులు
- చోద్యం చూస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెదరావిపాడు, తమ్మలూరు గ్రామాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు వెంబడి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే వేంపాడు ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి వినుకొండ ఆర్ అండ్ బి రోడ్డులో ఓ ప్రైవేటు కోళ్లఫారంకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం ప్రమాదకరంగా మారనుందని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెంబడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు నిబంధన లా ప్రకారం రోడ్డుకు పది అడుగుల దూరంలో ఉండాలనే ఉండగా అందులో కనీసం ఐదు అడుగుల కూడా లేకుండా కేవలం 3 అడుగుల దూరంలో మాత్రమే ఉండే విధంగా రోడ్డుకు రెండు వైపులా కొంత దూరం ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ప్రమాదకరంగా మారనుంది. అయితే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు విషయంలో నిబంధనలు పాటించకపోవడం సరి కాదని ఆర్ అండ్ బి శాఖ అధికారులు హెచ్చరించినప్పటికీ వారి ఆదేశాలను బేకాతర్ చేస్తూ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసే విషయంలో విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి అధిక మొత్తంలో ముడుపులు అప్పజెప్పడం తోనే ప్రమాదకరమైన స్తంభాల ఏర్పాటు సాధ్యమైనట్లు, అందుకే విచ్చలవిడిగా ఇష్టానుసారంగా స్తంభాలనుఏర్పాటు చేస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఆర్ అండ్ బి శాఖ డి. ఈ. కృష్ణను వివరణ అడుగగా తమ శాఖ నిబంధనల ప్రకారం రోడ్డుకు పది అడుగుల దూరంలో చెప్పినప్పటికీ, అయినప్పటికీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండడంతో పోలీస్ స్టేషన్ కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధి. కారులు స్పందించి అక్రమంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలను మార్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వాహన దారులు కోరుతున్నారు.

రోడ్డు ఆనుకునే ఉన్న విద్యుత్ స్తంభాలు

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని మార్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాట్రగుంట గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రానున్న ఎన్ని కల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఓటర్లు ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బాబురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య, సర్పంచి నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు పిసుకుదేవ్, నాయకులు ఏదుబాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, కాశిరెడ్డి, భాషాపతి నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కే నాసరయ్య, కనుక నరసింహారావు, అంకాల రోశయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, దేవిరెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : స్థానిక బీజేపీకార్యాలయంలో కనిగిరి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య సీఎస్‌పురం మండల బీజేపీ అధ్యక్షులు ఇండ్ల వెంకట సత్యం సత్యం అధ్యక్షతన బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పువ్వాడి దామోదర్, బీజేవైఎం జిల్లా ఇన్‌ఛార్జ్ కృష్ణ చైతన్య మండలాల పర్యటనలో భాగంగా సీఎస్‌పురం, పామూరు మండలాల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి బీజేవైఎం అన్ని మండలాలలో పూర్తి కమిటీల నిర్మాణం చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ గెలుపునకు శక్తి వంతన లేకుండా యువమోర్చా నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మనోజ్‌రెడ్డి, సిఎస్ పురం యువమోర్చా అధ్యక్షులు సంగిశెట్టి అనిల్ కుమార్, పామూరు మండల యువమోర్చా అధ్యక్షులు పాడే అరవింద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాశం రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మహారాసుల సాయి, తిరుమల శెట్టిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది అబ్దుల్ గఫూర్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని గిరిజన బాలుర ఆశ్రమపాఠశాలలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదివారం నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10వ తేదీన ఏర్పడిన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందం తీర్మానం చేసినట్లు తెలిపారు. మనుషులందరికి పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి మనిషికి హక్కుగా ఉంటాయని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య మాట్లాడుతూమానవ హక్కులను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు.భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, దళితులపై దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించినట్లవుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛావాక్ స్వాతంత్ర్యం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. ఈ హక్కులను స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీనవర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవి చంద్ర,న్యాయవాది షాహిద్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలినేని మీద ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : అనైతిక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డిపై ప్రభుత్వ, పోలీసులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. డీసీసీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశంలో ఈదా విలేకరు లతో మాట్లాడుతూ అధికార పార్టీ, ఎమ్మెల్యే మాజీ మంత్రి అయిన బాలినేని ఎలక్షన్లపై బెట్టింగ్‌లకు పాల్పడినట్లు బహిరంగంగా ప్రకటి ంచడం బాధ్యతా రహితమైన చర్య అని దీనిమీద పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మంత్రిగా వున్న ప్పుడు అవినీతికి పాల్పడ్డానని స్వయంగా ప్రకటించిన బాలినేని మీద చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ స్పీకర్ సుమోటోగా తీసుకోని విచారణ జరపాలని కోరారు.బాలినేని యెంత అవినీతికి పాల్పడకపోతే భారీ బడ్జెట్‌తో సినిమా తీస్తానని ప్రకటించడం అయన అవినీతికి నిదర్శనమని తెలిపారు.

మహాపడి పూజ కార్యక్రమం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం రాత్రి మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్పస్వామి మహా పడిభజన కార్యక్రమం సర్వ దీక్ష స్వాముల అయ్యప్ప స్వామి కీర్తనలతో స్వామి వారి మహా పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు భక్తులకు అల్పాహారం, అన్న ప్రసాదాల వితరణ అంద చేసారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, చీమకుర్తికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

లారీ బొలెరో వాహనం డీ ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని జాతీయ రహదారిపై లారీ బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో లారీ డ్రైవర్ ఏలూరుకి చెందిన డేవిడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసరావు పేటకు చెందిన బొలెరో వాహనం నూనె డబ్బులతో, ప్యాకెట్ల లోడుతో రాయచోటి బయలుదేరింది. త్రిపురాంతకం మండల కేంద్రంలోని జాతీయ రహ దారి పైకి చేరే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ అదుపు తప్పి బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది. లారీ డ్రైవర్ డేవిడ్‌కి కాలుకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో క్షత గాత్రుని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గిరిజన తెగల అభివృద్ధి పథకాలపై మా గుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గిరిజన తెగల అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు కేంద్రం అమలు చేయుచున్న వన్ బందు కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు మరియు వాటి ప్రస్తుత స్థితి గురించి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయక మంత్రి రేణుక సింగ్ సరుత సమాధానం ఇస్తూ దేశంలో గిరిజన తెగల మరియు ప్రాంతాల అభివృద్ధి మరియు వాటి సంక్షేమం కొరకు ప్రధానంగా విద్య మరియు జీవనోపాధి కల్పనకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శాఖ అమలు చేయుచున్న వన్ బంధు కళ్యాణ్ యోజన పథకం కింద పలు పథకాలు ఉన్నాయని, ఈ పథకం కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో 2021-22 నుండి2025-26 వరకు అమలు జరుపబడతాయని తెలిపారు. ఈ పథకంలో ఐదు భాగాలు ఉన్నాయని ప్రధాన మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన భాగం కింద ఉన్న ఎనిమిది గిరిజన అభివృద్ధి రంగాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రతిపాదనలు రాలేదని,2022-23 లో దుర్బలమైన గిరిజన సమూహాల అభివృద్ధి భాగం కింద రూ.1,645లక్షలు, గిరిజన పరిశోధన సంస్థల మద్దతు భాగం కింద రూ.219 లక్షలు, బాగా కింద రూ.3,793 లక్షలు మరియు పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్స్ కింద రూ.6,414 లక్షల నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేయబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని కొంగలవీడు రోడ్డు లోగల శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు దుర్భాక ప్రవీణ్ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్వాములు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. వైసీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి దిలీప్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు, స్వాములకు అన్నదానం(చద్ది) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసిన దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వ

విశాలాంధ్ర - బాపట్ల : దివ్యాంగులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుం దని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలోని చీలురోడ్డు సెంటర్ దగ్గర టీటీడీ కళ్యాణ మండపంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైసీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి చేతులమీదుగా దివ్యాంగులకు వీల్ ఛైర్‌లు, సంక కర్రలు దుప్పట్లు పంపిణీ చేశారు. కోన రఘుపతి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తారీకునే వికలాంగులకు పింఛన్లు ఇంటి వద్దనే అందజేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ వికలాంగులకు జగనన్న ప్రభుత్వం ద్వారా ఎన్నో సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తారీకున తాడేపల్లి వైయస్సా ర్సీపీ కేంద్ర కార్యాలయంలో దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర సభ జరుగుతుందని దిగ్వి జయం చేయాలని కోరారు. వైసీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర నాయ కులు కె.శివారెడ్డి, బండారు దుర్గారావు, గుంటూరు జిల్లా దివ్యా ంగుల విభాగం అధ్యక్షులు నూర్ బాషా అల్లాబక్షు, బాపట్ల పట్టణ లైన్స్ క్లబ్ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు, గుంజి ఏడుకొండలు పాల్గొన్నారు.

పథకాల అమలుతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఎస్.కె కాలేశావలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వ పథకాల అమలుతో గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని మల్కాపురం గ్రామ సర్పంచ్ ఎస్కే కాలేశావలి అన్నారు. మండలంలోని మల్కాపురం, దారంవారిపాలెం గ్రామాలలో ఆదివారం వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.కె కాలేశావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీ ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. బాల బాలికల పలు దేశభక్తి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో విశేష సేవలు అందించిన వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీలు, మేడగం వెంకటేశ్వర రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు ప్రియాంక నాగార్జునరెడ్డి, మంచాల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో కే యుగకీర్తి, వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు, ఆయా గ్రామాల కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్న బాలికలు

రాష్ట్రస్థాయి టోర్నీమెంట్ నిర్వహణ అభినందనీయం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు లాంటి గ్రామీణ ప్రాంతం లో నూతన క్రీడ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి టోర్న మెంట్ నిర్వహించడం అభి నందనీయమని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరులోని స్థానిక వివేకానంద నెక్స్ట్ జెన్ పాఠశాలలో 42వ రాష్ట్రస్థాయి అండర్ 19 షూటింగ్ బాల్ బాలబాలికల పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా ఆసక్తికరంగా జరిగింది. చివరకు 15-14 స్కోర్‌తో బాపట్ల జిల్లా జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానం గుంటూరు జిల్లా జట్టు, తృతీయ స్థానం నెల్లూరు జిల్లా జట్టు సాధించాయి. టోర్నమెంట్ విజేత అయిన బాపట్ల జిల్లా జట్టు లో వివేకానంద నెక్స్ట్‌జెన్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు పాల్గొని జట్టు విజయంలో కీలకపాత్ర సాధించడం విశేషం. బాలికల విభాగం నుండి గుంటూరు,శ్రీకాకుళం జట్లు ఫైనల్స్‌కు చేరగా గుంటూరు జిల్లా జట్టు తొలి బహుమతి సాధించింది. శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానం, అనకాపల్లి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించాయి.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర - వేమూరు : లోక రక్షణార్థం మానవ రూపంలో జన్మించిన ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, ఆయన చూపిన మార్గం అనుసరణీయమని గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ కైతే పల్లి షాలెం రాజు అన్నారు. శనివారం రాత్రి అమృ తలూరు మండలంలోని మూల్పూరు గ్రామంలో లూథరన్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షాలేం రాజు మాట్లాడుతూ, శాంతి, సౌభాతృత్వాల మేలు కలయిక క్రైస్తవ మత ముఖ్య ఉద్దేశం అన్నారు. పేదలను ఆదరించటం అక్కున చేర్చుకుని సహాయపడాలన్న గుణాలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.సంఘస్తులు, యూత్ సభ్యులు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్,నల్లూరి రవి,పచ్చిగళ్ల అనిల్, ఎలిచర్ల సురేష్ దేవరకొండ నాని, కంచర్ల నాని తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

42 వ బూత్ లెవల్ కార్యకర్తల సమావేశంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ ఎం. షంషీర్ అలీ భేగ్ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ ఎం. షంషీర్ అలీ బేగ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 42వ బూత్ లెవెల్ పార్టీ కార్యకర్తల సమావేశం బూత్ కన్వీనర్ ఉత్తమ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం ఉదయం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అలీ బేగ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యారంగ సంస్థలను అభివృద్ధి పరచాలని అన్నారు అమ్మ ఒడి విద్యార్థి పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు ఎంతో లబ్ది పొందుతున్నారని అన్నారు ఆర్థికలేమితో విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజల ముందుకు తీసుకు వచ్చిన ఘనత ఆయనకే దగ్గుతుందని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో వైద్య రంగాన్ని ప్రోత్సహించేందుకు రూ 500 కోట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డికి పార్టీలకు రహితంగా ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుండి కేపీ నాగార్జున రెడ్డిని తిరిగి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు ఇప్పటినుండే కృషి చేయాలని వైసిపి రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ షంషీర్ అలీబేగ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ వైసిపి ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జ్ పత్తి రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తితో ఉన్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి విద్యార్థికి అమ్మఒడి, విద్యా దీవెన, వృద్దులకు వృద్ధాప్య పింఛన్‌తో పాటు పేదలకు జగనన్న నివాసం పథకం ద్వారా పక్కా గృహాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. జగన్ హయాంలో పార్టీలకు, వర్గాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందాయని రవిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సురేష్, గృహ సారధులతో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చదువుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలి

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గ కాపు వన సమారాధన కార్యక్రమం కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక సముద్రం మార్గంలో జీడి మామిడి తోట ఏర్పాటు చేశారు. అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. నల్లమోతు వారిపాలెం ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ కాపు విద్యార్థులకు కాపు వన సమారా ధనలో రూ.12.44 లక్షలు విద్యా పురస్కారాల కింద అందించటం అభినం దనీయమని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్, అంబటి మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిట్టా ప్రమీల రాణి, సీనియర్ మహిళా కాపు నాయకురాలు గుంటుపల్లి తులసి కుమారి, దమ్మనవారిపాలెం సర్పంచ్ వెంకటేశ్వ రమ్మ సహా కాపు సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

భాజపా పాలనలో అభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రరాజ్యంగా మారు తుందని భాజపా నాయకులు అన్నారు. మండలంలోని తోటవారి పాలెంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన భారత దేశం అగ్ర పథాన దూసుకుని వెడుతున్నది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మేడికొండ భరణీరావు, ప్రసాద్, రాంబాబు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల : తుఫాను కరువు నష్టాలపై ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరు కానున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలను నిష్పక్షపాతంగా గుర్తించి రైతులను ఆదుకోవాలని కోరారు.